

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 29 మార్చి 2025


## రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక
### : మంత్రి దామోదర్ రాజానర్సింహా





మిగతా 4లో

## యాసంగి వడ్ల కొనుగోలుకు సన్నద్ధం కావాలి
### : జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నద్ధం కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో యాసంగి వరిధన్య కొనుగోలు ప్రక్రియకి సంబంధించి అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 419 వరి ధాన్య కేంద్రాలలో తాలు తీసే యంత్రాలు, తేమశాతం కొలిచే యంత్రాలు, కాంటాలు, టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, తాగునీటి వసతి, ఎలక్ట్రిసిటీ సౌకర్యం ఇతరత్రా అన్ని సౌకర్యాలను సమకూర్చుకొని ఆయా ప్రాంతాలలో వరి కోత జరుగుతున్న క్రమంగా ఏప్రిల్ మొదటి వారం నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. ఈ యాసంగిలో 419 అన్ని కేంద్రాల్లో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొడ్డు రకం కాకుండా సన్న రకం ధాన్యాలను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో దొడ్డు రకం సన్నరకం ఎన్ని ఎకరాల్లో వేశారు?

మిగతా 4లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి
### ● బేస్మెంట్ పూర్తి అయిన ఇండ్లకు చెల్లింపులు : హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎండి విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పి.డి మాణిక్యం, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఈ. ఈ పి ఆర్ నరసింహులు, ఎల్ డి ఎం నరసింహమూర్తి, ,సంబంధిత ఎంపీడీవోలతో హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం హౌసింగ్ ఎండి వి.పి గౌతమ్ మాట్లాడుతూ

మిగతా 5లో



## నిధులు లేక... గ్రామాల నిర్వీర్యం




- అప్పులతో నెట్టుకొస్తున్న పంచాయతీ కార్యదర్శులు
-మెదక్ జిల్లాలో గ్రామ పంచాయితీలు 492
-జెడ్పీటీసీలు 21, ఎంపీటీసీలు 190
- ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఎన్నికలు..? తరువాత గ్రామ పంచాయతీలకు ఎన్నికలు...?


మిగతా 8లో

## అమీన్ పూర్లో విషాదం
### -ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు మృతి



మిగతా 5లో

## ఎవ్వరైతే మాకేమీ.. ఇసుకాసురులు



✦ రాత్రివేళలో ఇసుక రవాణా మైసమ్మ వాగులో మాయమైన ఇసుక చూచి చూడనట్లు రెవెన్యూ అధికారులు

మిగతా 8లో

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువత సద్వినియం చేసుకోవాలి

## : కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు లౌడ్య రామచందర్ నాయక్



రామాయంపేట మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం రూ.6వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించిందని ఈ పథకాన్ని యువత సద్వినియం చేసుకోవాలని నిజాంపేట మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు లౌడ్య రామచందర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన య-ువకులు ప్రభుత్వం రూ. 4లక్షల వరకు ఆర్థిక సాయం అందించనుంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ దరఖాస్తులకు ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. చిరు వ్యాపారులు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.50 వేల రుణాన్ని అందిస్తుందని వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదన్నారు. అలాంటి వ్యాపారులకు నూరు శాతం రాయితీతో రుణాలనుమంజూరు చేయనుంది. అలాగే లక్షలోపుయూనిట్లకు గతంలో 80% రాయితీ ఉండగా ఇప్పుడు దానిని 90 శాతానికి పెంచినట్లు వెల్లడించారు. లక్ష లోపు యూనిట్ కోసం లబ్ధిదారుడు కేవలం రూ.10వేలు చెల్లిస్తే సరిపోతుంది.రూ. 1-2 లక్షల లోపు ఖరీదు చేస్తే యూనిట్లకు రాయితీ 8 శాతానికి పెంచుతారు.రూ 2-4 లక్షల యూనిట్లకు 70 శాతం గా నిర్ణయించారు. స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్త అని చెప్పొచ్చు.ప్రభుత్వం సబ్సిడీ వాటాను పెంచడంతోచాలామందికి ఆర్థికంగా సహాయం అందుతుంది. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడునట్లు తెలిపారు.కావున ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ భూములకు రక్షణ ఏది?

## - కోట్ల విలువైన ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం?

కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్కాపూర్ నేషనల్ హైవే పక్కన 154 సర్వే నెంబర్ లో సుమారు 30 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. గతంలో సత్యసాయి ట్రస్టుకు 12 గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించింది. మిగతా 18 గుంటల భూమిని ( ఏ సీ బీ ) యాంటీ కరప్షన్ బ్యూరో జిల్లా కార్యాలయం కోసం ప్రభుత్వం కేటాయించింది. రోడ్డు వెడల్పు నిర్మాణంలో సుమారు నాలుగు గుంటల భూమి పోగ మిగిలిన 14 గుంటల భూమి ఉంది. నేషనల్ హైవే పక్కన ఉండడం వల్ల కోట్ల విలువైన ఈ భూమి చుట్టూ కంచ నిర్మించకపోవడం వల్ల ప్రైవేట్ వ్యక్తులు భూమిలో మట్టి కుప్పలు పోశారు. రోడ్డు పక్కనే ఉండడం వల్ల ప్రైవేటు వ్యక్తులు ఈ భూమిని ఆక్రమించుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. మన్ సాన్ పల్లి 190 సర్వే నెంబర్ లో రెండు ఎకరాల అసైన్డు. ముని దేవునిపల్లి 92 సర్వే నెంబర్ లో ప్రైవేట్ వెంచర్రకు రోడ్లు కూడా వేసుకున్నారు. ప్రభుత్వ. అసైన్మెంట్ భూముల



ఆక్రమణ గురించి పత్రికలలో కథనాలు రాసిన అధికారులు పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఈ భూముల పై విచారణ జరిపించి కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మూగజీవాలను దొంగలించిన ముగ్గురు వ్యక్తుల అరెస్ట్ : దుబ్బాక సి. ఐ. ఎస్. శ్రీనివాస్

దుబ్బాకసూర్యమేజర్ న్యూస్: జల్సాలకు అలవాటు పడి డబ్బులు సంపాదించాలని అత్యాశతో మూగజీవాలను దొంగిలించి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న ఘటన దుబ్బాక పట్టణంలో శుక్రవారం చేటు చేసుకుంది. దుబ్బాక సి ఐ శ్రీనివాస్. తెలిపిన వివరాల ప్రకారం. ఈనెల 25వ తేదీన రాజక్క పేటలో నర్సింలుకు చెందిన ఒక ఎద్దు 19వ తేదీన అప్పనపల్లిలో భాస్కర్ కు చెందిన ఒక ఆవు కనబడడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ ప్రాంతాల్లో పలు నిఘా నేత్రాలను పరిశీలించగా దుబ్బాక పట్టణానికి చెందిన పెంటం శ్రావణ్ ఎడ్ల మహేష్ అనే ఇద్దరు యువకులు జల్సాలు అలవాటు పడి వ్యవసాయ పొలాల్లో కట్టి ఉంచిన ఆవును ఎద్దును రాత్రిపూట వారి టాటా ఏసీ వాహనంలో దొంగతనంగా ఎక్కించి చేల్లాపూర్ శివారులో ఒకచోట కట్టేసేవారు. వీరిద్దరికీ చల్లాపూర్ వార్డుకు చెందిన నవీన్ అనే మరొక యువకుడు సహాయం చేసేవాడు. వీరు ఎత్తుకెళ్లిన మూగజీవాలను వివిధ అంగళ్లలో తెలిసినవారికి అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు గుర్తించి



ముగ్గురు యువకులను అరెస్టు చేశారు. అనంతరం ఆవు ఎద్దుతో పాటు టాటా ఏసి వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ గంగరాజు కానిస్టేబుల్ రాంజీ అఫ్రోజ్ లు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్



రాయపోల్ మేజర్ న్యూస్: గ్రామాల్లో నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా ఈ విషయం తెలుసుకున్న పారుఖ్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఉదయం పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని ఓదార్చారు. చిన్న వయసులోని యువకుడు షాదుల్లా మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు. ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని. వారు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు అనాథలుగా మిగులుతాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. షాదుల్లా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ వ్యాపారంలో నష్టం రావడంతోఅప్పుల బాధతో ఆత్మహత్య పరిష్కారం కాదని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానని పదవులు ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదన్నారు. తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక ప్రజలతో 30 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు మరిచిపోనని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో యువకులు మందు కల్లు తాగుడు. బెట్టింగులు అలవాటు పడి ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిపిస్తే విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటే అందరూ సంతోషం వ్యక్తం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఉమ్మడి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తు గారికి కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ చారి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, ఇసాక్,మహమ్మద్ రఫీ, గ్రామ నాయకులు బాసం నర్సింహారెడ్డి, గౌరీ గారి పరుశరాములు,బంగారెడ్డి లింగారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# గోర్ బోలి భాష ను అధికార భాషగా గుర్తించి అసెంబ్లీ లో తీర్మానం చెయడం హర్ష నియం

## : జిల్లా గోర్ సేన ఉపాధ్యక్షులు బానోత్ సంతోష్ నాయక్



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించి భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేయడాన్ని గోర్ సేన పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన గోర్ సేన సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ సంతోష్ నాయక్. దుబ్బాక గోర్ సేన టీమ్. టేకులతండా లాల్సింగ్ తండా వెంకటగిరి తండా గోర్ సేన సభ్యులు మాట్లాడుతూ గురువారం రోజున జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన 15 కోట్ల బంజారాలు మాట్లాడే భాషా గోర్ బోలి భాషాను అధికార భాషగా గుర్తించి భారత రాజ్యాంగం 8 వ షెడ్యూల్ లో చేర్చాలని జూపల్లి కృష్ణరావు అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆమోదించడాన్ని 15 కోట్ల బంజారా సమాజం పక్షాన తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# దొడ్డి కొమురయ్య జయంతి

## ఉత్సవ కమిటీ సభ్యునిగా కమలాకర్



మద్దూర్/మేజర్ న్యూస్: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య జయంతిని ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు పదిమంది సభ్యులతో ఓ కమిటీని వేసింది ఆ కమిటీలో మద్దూర్ మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు డాక్టర్ జంగిటి కమలాకర్, ను దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ రాష్ట్ర కమిటీ సభ్యునిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య, ఉత్సవ కమిటీలో స్థానం కల్పించినందుకు కుర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,,బీసీ సంక్షేమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబిపోషణ్ కిట్ల పంపిణీ




రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండలంలోని ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సందర్శించారు. అలాగే టిబి పోషణ్ కిట్టులను పంపిణీ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో మీటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు మంచి వైద్యం అందించాలని అందరితో మర్యాదపూర్వకంగా మెదలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, హెల్త్ సూపర్వైజర్ శ్యామల, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ నుండి కరకపట్ల, బండ మైలారంకు బస్సులు నడపాలి

**- సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య**



గజ్వేల్ పట్టణం నుండి కర్కపట్ల, వర్గల్ మీదుగా బండ మైలారం వరకు పారిశ్రామిక కేంద్రాలకు బస్సులు నడపాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గజ్వేల్ మర్కుకు మేజర్ న్యూస్ : మర్కుకు మండలంలోని కర్కపట్ల గ్రామం పరిధిలో పరిశ్రమలు ఉన్నాయని ఎర్రవల్లి మీదుగా కర్కపట్ల పారిశ్రామిక కేంద్రానికి బస్సు నడపాలని, వర్గల్ నూతన పారిశ్రామిక పార్క్ తో పాటు, సింగన్నగూడ, కొత్తూరు, బండ మైలారం, బండ తిమ్మాపూర్ పారిశ్రామిక పార్కులకు అనుసంధానంగా బస్సులను నడపాలని అన్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న ప్రజలకు ఉపాధి లేకుండ అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గజ్వేల్ పట్టణం, ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా పురుషులకు స్త్రీలకు పరిశ్రమంలో ఉపాధి పోయి వచ్చే విధంగా సమయపాలన అనుసరించి బస్సులు వేయాలని అన్నారు. ఆ గ్రామాల ప్రజలు నియోజకవర్గ కేంద్రానికి, ఆర్డీవో కార్యాలయంకు రావాలన్నా మూడు నాలుగు బస్సులు మారాల్సి వస్తుందని లేదా వ్యక్తిగత వాహనం ఉంటే తప్ప రాని పరిస్థితి ఉందని అన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం, పరిశ్రమలో ప్రజల ఉపాధికి బస్సులో సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రవాణ సదుపాయం లేక పురుషులు, మహిళలు కంపెనీలకు వెళ్ళని పరిస్థితి ఉందని మూడుపూటల్లో రెండు బస్సు లు చొప్పున వేయాలని రవాణా సదు-పాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రమాదమా లేక హత్య ? అనుమానాస్పద స్థితిలో చిన్నారుల మరణం

**- ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు మృతి - రాఘవేంద్ర కాలనీలో ఘటన - విచారణ జరుపుతున్న పోలీసులు - వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం**



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : విష ఆహారం తిని ముగ్గురు చిన్నారులు మృతి చెందారు, ప్రమాదమా లేక హత్య ? అనే కోణంలో వివరాలు సేకరిస్తున్న పోలీస్ లు - క్లూస్ టీం. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గురువారం రాత్రి జరిగిన విషాదకరమైన సంఘ టన- చోటు చేసుకుంది. వివరా ల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా మెదకపల్లి గ్రామం- తాలకొండపల్లి- మండలంకి చెందిన అవురిజింతల చెన్నయ్య గత కొంతకాలంగా కుటుంబంతో కలిసి సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు,బతుకుదెరువు కోసం ,అమీన్ పూర్ ప్రాంతంలో నివసిస్తూ అతను వాటర్ ట్యాంకర్ నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు, చెన్నయ్య భార్య రజిత (అలియాస్ లావణ్య )కు ముగ్గురు పిల్లలు సాయి కృష్ణ (12) మధుప్రియ (10) గౌతమ్ (8) ఉన్నారు, గురువారం రాత్రి 9 గంటల సమయంలో కుటుంబం -పిల్లలతో సహా కలిసి భోజనం చేశారు. ముగ్గురు పిల్లలు- తల్లి రాజిత -పెరుగు అన్నం తిన్నారు, తండ్రి మాత్రం పప్పు వేసుకుని తిని ఆ తర్వాత చెన్నయ్య వాటర్ ట్యాంకర్ తో చందానగర్ కు నీటి సరఫరా కోసం వెళ్లి తిరిగి రాత్రి 11 గంటల సమయానికి ఇంటికి వచ్చాడు, భార్య రజిత తలుపులు తీసింది,అప్పటికే పిల్లలు నిద్రపోతున్నారు, అని అతనికి భార్య చెప్పింది,అయితే రాత్రి మూడు గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఒక్కసారిగా కేకలు వేసింది. వెంటనే చెన్నయ్య పక్కింటి వాళ్ళ సహాయంతో తన భార్యను బీరంగూడలోని పనేషియా ఆసుపత్రికి తరలించారు, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని డాక్టర్లు వెల్లడించారు, ఇంట్లో నిద్రిస్తున్న ముగ్గురు చిన్నారులను తండ్రి వచ్చి పరిశీలించగా ముగ్గురు మృతి చెందారు, ముగ్గురు చిన్నారులు ఎలా మృతి చెందారు అని గుండెలు పగిలేలా ఏడ్చి ఏడ్చి కన్నీరు పెట్టుకున్న చెన్నయ్య, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు, క్లూస్ టీమ్ చేరుకొని మీరు తినే ఆహారంలో ఎవరైనా విషయం కలిపారా ,లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా- అనే కోణంలో- పోలీసులు- దర్యాప్తు చేపట్టారు,సంఘటన స్థలాన్ని కి అమీన్ పూర్ సిఐ నరేష్, ఎస్సైలు విజయరావు, సోమేశ్వరి తన సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు, రజిత భర్త చెన్నయ్య -ను పోలీసులు విచారించారు, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన అమీన్ పూర్ పోలీసులు, మృతదేహాలను పోస్టుమార్టం కు పటాన్ చేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఏబివిపి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఉచిత శిక్షణా తరగతులు

సిద్దిపేట:మేజర్ న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సంజీవని పారామెడికల్ జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ నగర కార్యదర్శి పరశురామ్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు,పేద,మధ్య తరగతి విద్యార్థుల కోసం న్యాయ పోరాటాలు చేసే సామాన్య విద్యార్థి సంఘం మాత్రమే కాదని విద్యార్థుల్లో దేశభక్తి,జాతీయ భావాలను పెంపొందించే దిశగా ముందుకు వెళ్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా సమాజం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్ష రాసే విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ పాలీసెట్ ఎంట్రెన్స్ ఫ్రీ కోచింగ్ తరగతులు స్థానిక సంజీవని పారామెడికల్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నామని ఈ తరగతులు ఏప్రిల్ 15న ప్రారంభమవుతాయన్నారు. కావున ఈ అవకాశాన్ని



విద్యార్థినీ,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జులు అనీష్,సాయి శంకర్,నగర కార్యవర్గ సభ్యుడు శివ,ధనుష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద దాత సహకారంతో చలివేంద్రం ఏర్పాటు : ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక తాహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఇంచార్జ్ తాహసిల్దార్ రమ్యశ్రీ, చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గ్రామానికి చెందిన పాక మైసయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు నాగరాజు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వారికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఆదేశాల మేరకు తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కార్యాలయం వద్ద ఫ్లెక్సీ బోర్డును ఏర్పాటు చేశామని. తప్పకుండా హెల్మెట్ ధరించి ఆఫీస్ కు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఆర్ఐ ప్రీతీ, సర్వేయర్ ప్రశాంత్,నాగమణి, రమణమ్మ, జూనియర్ అసిస్టెంట్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి పోరుగర్జన విజయవంతం చేయాలి

**: జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం**



రామాయంపేట మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42 కు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం చేసి,చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు సమావేశలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల పోరు గర్జన ఏప్రిల్ 2వ తేద బిసి చలో ఢిల్లీ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, పోచమ్మల గణేష్, సుంకోజు దామోదర్, మామిడి సిద్ధరాములు , ఉమామహేశ్వర్ , భూమా కిషన్ పచ్చంటి రాము , అల్లాడి వెంకట్ , రెడ్డమైన నరేష్, పిట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బీఆర్ ఎస్ నాయకుల సాయం



మేజర్ న్యూస్,నంగునూర్: వారం రోజుల కిందట నంగునూరులో చనిపోయి ఎడ్ల పోచయ్య కుటుంబానికి శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. నంగునూరు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపిటిసి చౌడుచర్ల జయపాల్ రెడ్డి 50 కిలోల బియ్యం, పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ 50 కిలోల బియ్యం, కోల మహేందర్ గౌడ్ 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాల పోచయ్య, కుటుంబ సభ్యులు పాల్గొని బియ్యం అందజేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దచెల్మెడ పిఏస్ సిఏస్‌లో

**శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం**




మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని పెద్దచెల్మెడ గ్రామంలో గల సొసైటీలో శుక్రవారం నాడు శనిగల కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఛైర్మన్ పద్మ దుర్గయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పద్మ దుర్గయ్య మాట్లాడుతూ ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చే రైతులు 14%లోపు తేమశాతం ఉండి క్వింటాల్ కు రూ. 5, 650 పొందాలని రైతులకు సూచించారు. అలాగే పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ తప్పని సరిగా తీసుకురావాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజలి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు లావణ్య, నిఖిత, అంజన్న, పిఏసిఎస్ డైరెక్టర్లు సంగన్న, సంజీవరెడ్డి, విశ్వనాథం, పి ఎస్ సి ఎస్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ

✦ హబ్సిపూర్-లచ్చపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ✦ సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్
✦ ఫలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్:వ్యవసాయ నియోజకవర్గం గా ఉన్న దుబ్బాక నియోజకవర్గం లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని మంజూరి చేసి యువత కు అండగా నిలవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన విజ్ఞప్తి కి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన కొత్త ప్రభాకర్ రెడ్డి. దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి. స్థల పరిశీలన కోసం దుబ్బాక కు వెళ్లాల్సిందిగా సి ఎం ఓ





KOTTA PRABHAKAR REDDY
Member of Legislative Assembly
41. DUBBAK - TELANGANA

To,
Sri. Anumula Revanth Reddy Garu,
Hon'ble Chief Minister,
Govt. of Telangana,
TS Secretariat-Hyderabad.

Lr.No.62/MLA/DUBBAK/2025 Dt: 21/03/2025

Sub: MLA - Dubbak – Single Roads – Public facing issues reaching their destination- Request for Widening & Strengthening of Certain Roads - Reg

Sir,

It is to inform you that, the following area public are approaching me regularly stating the difficulty to reach their destiny through the single roads and they are requesting for widening and strengthening to double road, as these roads are connecting to National Highway and Dubbak Assembly Constituency.

| Sl.No | Name of the Work | Amount of Estimate Rs.Crores |
|---|---|---|
| 1 | Improvements to Road from Habshipur to Lachapet Via Dubbak | 35.00 |
| | Total Rs. | 35.00 |

In view of the above, it is requested to arrange for sanction of these roads for widening and strengthening work for smooth flow of vehicular traffic in Dubbak Assembly Constituency under Plan Scheme.

With Warm Regards.

Yours Sincerely,

(K. PRABHAKAR REDDY)

అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అలాగే హబ్షీపూర్ నుండి లచ్చపేట్ వరకు డబుల్ రోడ్ వేయాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రూ:35 కోట్ల రూపాయలతో ఎచ్ ఏ ఎం మోడల్ లో ఆ రోడ్డును అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. అడిగిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## యాసంగి వడ్ల కొనుగోలుకు సన్నద్ధం కావాలి : జిల్లా కలెక్టర్ మను చౌదరి

***( మొదటి పేజి తరువాయి )*** ఏప్పుడు హార్వెస్టింగ్ చేస్తారనే విషయాలకై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తేమశాతం రాగానే వెంటనే గన్ని లలో లోడ్ చేసి వివిధ గోదాములకు తరలించేందుకు సరిపడినన్నీ లారీలను అందుబాటులో ఉంచుకోవాలని ట్రాన్స్పోర్ట్ కాంటాక్ట్ లకు తెలిపారు. కేంద్రాల్లో ఎలాంటి ఇల్లీగల్ యాక్టివిటీస్ జరగకుండా చూసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. అన్ని కేంద్రాలలో కాంటాలను చెక్ చేయాలని లీగల్ మెథడ్ మెథడాలజీ



అధికారులకు తెలిపారు. అకాల వర్షాలు మరియు రాళ్ల వానలు బారిన పడకుండా కేంద్రాలలో తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మరియు సెంటర్ అధికారులకు వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే రెండు నుంచి మూడు రోజుల్లోపు రైతుల అకౌంట్లో డబ్బులు జమవుతాయని



తెలిపారు. జిల్లాలో బ్యాంకులలో ధాన్యం కొనుగోలు డబ్బులు జమలో ఇతరత్రా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఎల్డీఎం కి తెలిపారు. క్రితం లాగానే రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి సహకరించాలని ఎలాంటి జాప్యం చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా సివిల్ సప్లై అధకారి తనుజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ, ఏసీపీలు మధు, పురుషోత్తం, సతీష్, ఎల్ డి ఎం హరిబాబు, డి ఎం మార్కెటింగ్ నాగరాజు, డి ఏ ఓ రాధిక, ఇతర శాఖల అధికారులు, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా ఆర్టీఏ మెంబర్‌గా లక్కరసు సూర్య వర్మ



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా ఆర్టీఏ రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబెర్ గా సిద్దిపేటకు చెందిన సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మని నియమిస్తూ హైదరాబాద్ లోని తన నివాసంలో నియామక పత్రం అందజేశారు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కష్ట సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకి తగిన ప్రాముఖ్యత ఉంటుందనీ దానికీ సూర్య వర్మ ఉదాహరణ అని అన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలో నామినేట్ పదవులలో బీసీలకు అవకాశాన్ని కల్పిస్తూ నియోజకవర్గంలో మొదటగా సూర్య వర్మను నియమిస్తూ శుక్రవారం నియామక పత్రం అందజేమని నేటి నుండి పూర్తి స్థాయిలో ఈ నియమకాన్ని అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు.డాక్టర్ సూర్య వర్మ మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి సరైన సముచిత స్థానం కల్పిస్తున్నందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు.తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు.

## నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గానికి ఘన సత్కారం



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక కోర్టు కాంప్లెక్స్ లో గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిహెచ్ జనార్దన్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా సామలేటి లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రమేష్,సహాయ కార్యదర్శిగా ఎన్.వెంకటా చారిలు ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా శనివారం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి హెచ్.జనార్ధన్ రెడ్డి, తాటికొండ రమేష్ లు మీడియాతో మాట్లాడుతూ తమపై పూర్తి విశ్వాసంతో తమను నమ్మి గెలిపించిన సాటి న్యాయవాదులకు అండగా ఉంటామని బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గంతో కలిసి సాటీ న్యాయవాదుల ఆశయ సాధనలో నిరంతరం బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ ప్రయాణంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.అన్ని నిర్ణయాలను సమిష్టిగా తీసుకుంటూ సామాజిక న్యాయం పాటిస్తామన్నారు.

## అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు

-టిప్పర్ల రాకపోకలతో భయాందోళనకు గురవుతున్న వాహనాదారులు



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లకు అక్రమంగా మట్టి ని టిప్పర్ల తో తరలింపు రూరల్ మండలంలో యదేచ్ఛగా కొనసాగుతుంది. మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామ శివారు భూములలో ఈ వ్యవహారం నాలుగు, ఐదు రోజులుగా నిత్యం కొనసాగుతూనే ఉంది. దీంతో ఇర్కోడ్ గ్రామ ప్రజలు, రైతులు, రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతుండగా, సొంత పట్టగలిగిన భూముల నుండి కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే వాటికి సంబంధించిన అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ వాటిని బేఖాతరు చేస్తూ, అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది వ్యాపారస్తులు యదేచ్ఛగా ఎర్రమట్టిని నూతన వెంచర్లకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలో జరుగుతున్న మట్టి దందా పై మైనింగ్, పోలీస్, రెవెన్యూ విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్టుగా పైకి చెబుతున్నా, లోలోన మాత్రం వీరి అనుమతులతోనే యదేచ్ఛగా ఈ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. లేకపోతే అడ్డు అదుపు లేకుండా, విచ్చలవిడిగా టన్నుల కొద్ది మట్టిని వ్యాపారాలు ఎలా తరలిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అక్రమ మట్టి దందాపై సంబంధిత విభాగాల అధికారులు అందరూ దృష్టి సారించి కట్టడి చేయాలని, లేకపోతే చెరువులు, గుట్టలు, లూటీ అవుతాయని పలువురు అంటున్నారు.

## ఇసుక వేలం పాట

కంది మేజర్ న్యూస్: కంది మండలంలోని వివిధ ప్రాంతాల నుండి అక్రమంగా తరలించిన ఇసుకను పట్టుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం పెనాల్టీ విధించి సీజ్ చేయబడినది. ఈ సీజ్ చేయబడిన ఇసుకను తేది: 29-03-2025 (శనివారం) ఉదయం 11:00 గంటలకు తహశీల్దారు వారి కార్యాలయం, కంది మండలంలో వెలం పాట ద్వారా విక్రయించనున్నారు.ఆసక్తి కలిగిన కొనుగోలుదారులు గమనించగలరు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు నేడు ఉదయం 11:00 గంటలకు తహశీల్దారు కార్యాలయానికి హాజరై వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.వేలంపాటలో పాల్గొనేవారు సంబంధించిన ధ్రువపత్రాలు మరియు గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలి.

## దూల్మిట్ట మండలానికి ఎంపీడీవో, ఎంపీవో నియామకం





మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : ధూల్మిట్ట మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా మద్దూరు ఎంపీఓ వీరారాజు, ను దూల్మిట్ట ఎంపీవోగా మద్దూరు గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం శభాష్ గూడెం లో నిరుపేద కుటుంబానికి చెందిన భీమనపల్లి గణేష్ గారు నిన్న అకస్మాత్తుగా గుండె పోటు తో చనిపోవడం జరిగింది, సీ. పి. యం.పార్టీ గ్రామ కమిటి తరుపున మృతుని కుటుంబానికి ప్రగాఢసానుభూతి ప్రకటిస్తూ శభాష్ గూడెం సిపిఎం పార్టీ శాఖ తరపున ఆర్థిక సాయం అందజేయడం జరిగినది, సీ. పి. యం. మండల కమిటి సభ్యులు నాగపురి కనకయ్య, శాఖ కార్యదర్శి ద%శీ%డ్ల రమేశ్ నాయకులు గందల బాలు, దాసరి కనకయ్య, ప్రకాష్, సురేష్, సంపత్,కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక : మంత్రి దామోదర్ రాజానర్సింహ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు లో రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజానర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. జోగిపేట స్థానిక శ్రీరామ గార్డెన్ ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన





ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్,, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు మీర్ గోరె ఆలీ, ముస్లిం మైనారిటీ సోదరులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## ● బేస్మెంట్ పూర్తి అయిన ఇండ్లకు చెల్లింపులు : హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్

***(మొదటి పేజి తరువాయి)*** దారిద్య రేఖకు దిగువన ఉన్నవారు కాబట్టి ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ నుండి 500 స్క్వేర్ ఫీట్స్ వరకు ఇండ్లు నిర్మించుకోవచ్చు అని అదనంగా ఇంటి కొలతలతో తీసుకుని ఎక్కువ మొత్తంలో నిధులు ఉపయోగించి నిర్మించిన యెడల ఉపయోగముండదని దీనివల్ల అప్పులు బారిన పడే అవకాశం ఉందని ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలన్నారు గ్రామాలలో మేస్త్రీల ఇంటి నిర్మాణం, మెటీరియల్ తదితర విషయాల్లో సంబంధిత ఎంపీడీవోలు సలహాలు సూచనలు పాటించాలన్నారు.






జిల్లాలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నెలకొల్పాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మెదక్ జిల్లాకు మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని జనవరి 26 రోజున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మెదక్ జిల్లాలో 1242 ఇండ్లు మంజూరు కాగా వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రక్రియ ఏమాత్రం పెండింగ్ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, తెలిపారు. వెల్దుర్తి మండలం ధర్మారం క్షేత్రస్థాయి సందర్శన చేయడం జరిగిందని ఇందిర ఇండ్ల నిర్మాణ పురోగతిలో కొన్ని అంశాలను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నాలుగు విడతల గా చెల్లింపులు చేస్తుందని మొదటి విడతగా బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఉగాది పండుగ అనంతరం మొదటి విడత నిధులు మంజూరు చేస్తామన్నారు. మీ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పై లబ్ధిదారులను అవగాహన కల్పించాలని ఇండ్ల పురోగతి వేగం పుంజుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎవరైనా ఉన్నట్లయితే ఉన్నతాధికార దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ లోటుపాట్లను సవరించుకొని చర్యలు చేపట్టవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ ఇంకా వివిధ దశలలో పెండింగ్ పనులు ఎన్ని ఉన్నాయనే పూర్తి వివరాలను ఆయా ఎంపీడీవోలను అడిగి తెలుసుకొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందని , ఎంపీడీవోలతో సమావేశాలు నిర్వహించుకుని ఇందిరమ్మండ్ల నిర్మాణ ప్రక్రియ పురోగతి పై చర్యలు చేపడతామన్నారు. దారిద్యరేఖకు దిగువనున్న వారికి చేయూతని అందించే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా బీసీ బాలుర వసతిగృహం

## - విద్యార్థుల ఆకాంక్షలకు బ్రేక్ సంగారెడ్డిలో నిర్లక్ష్యానికి నిదర్శనం



సంగారెడ్డి మెజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలో ని వెలుగు ఆఫీస్ లో నిర్మిస్తున్న భవనం రూ. 2.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీసీ బాలుర వసతి గృహం పనులు అసంపూర్తిగా నిలిచిపోయి సంవత్సరాలుగా పట్టణంలోని బీసీ విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. నిర్మాణం దాదాపు పూర్తయినప్పటికీ చిన్నచిన్న పనులు మిగిలి ఉండటంతో భవనం ఉపయోగంలోకి రాలేకపోతుంది.

**ఏడాదిగా నిలిచిపోయిన పనులు** వసతి గృహానికి తలుపులు, కిటికీలు బిగించి, రంగులు వేస్తే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావచ్చని స్పష్టంగా ఉన్నా, సంబంధిత అధికారులు నిర్మాణాన్ని నిర్లక్ష్యంగా వదిలేసినట్లు తెలుస్తోంది. గతంలో వేగంగా కొనసాగిన పనులు ఒక్కసారిగా ఆగిపోవడంతో విద్యార్థుల్లో నిరాశ నెలకొంది.

**వసతి కోసం విద్యార్థుల ఎదురుచూపు** ప్రస్తుతం బీసీ విద్యార్థులు తాత్కాలిక వసతులపై ఆధారపడాల్సి వస్తుండటంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త వసతి గృహం ప్రారంభమైతే భద్రతతో పాటు మంచి వసతులు లభిస్తాయని ఆశించిన విద్యార్థుల ఆకాంక్షలకు బ్రేక్ పడింది.

**అధికారుల స్పందన ఎప్పుడంటే?**

"భవనం దాదాపు పూర్తయింది. కొద్ది పనులు చేస్తే మేము ఇబ్బందులు లేకుండా ఉండగలుగుతాం. కానీ, అధికారులు ఎప్పటినుంచో మొద్దుసూత్రం పట్టారు" అని కొందరు విద్యార్థులు వాపోయారు.

విద్యార్థుల కష్టాలను తొలగించి, వసతి గృహాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని వారు కోరుతున్నారు. కాగా, సంబంధిత శాఖ అధికారులు దీనిపై ఇప్పటికీ స్పందించకపోవడం గమనార్హం.

# అమీన్ పూర్లో విషాదం

## -ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు మృతి



అమీన్ పూర్ మేజర్ న్యూస్....అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర ఘటన స్థానికులను కలచివేసింది. చెన్నయ్య, రజిత దంపతుల ముగ్గురు పిల్లలు అనుమానాస్పద రీతిలో మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### ఏం జరిగింది?

చెన్నయ్య (ప్రమేయం: వాటర్ ట్యాంకర్ డ్రైవర్) - రజిత (ప్రైవేట్ స్కూల్ టీచర్) దంపతులు అమీన్ పూర్లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. వీరి పిల్లలు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8) శుక్రవారం రాత్రి అనూహ్య పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయారు.

పోలీసుల కథనం ప్రకారం, శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేశారు. భార్య రజిత, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తినగా, భర్త చెన్నయ్య పప్పు అన్నం తిన్నాడు. భోజనం అనంతరం చెన్నయ్య తన వాటర్ ట్యాంకర్తో చందానగర్కు వెళ్లాడు. రాత్రి 11 గంటలకు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు భార్య, పిల్లలు నిద్రలో ఉన్నట్లు గుర్తించాడు.

### ఆరోగ్య సమస్యలు, ఆపై విషాదం

అదే రాత్రి తెల్లవారుజామున 3 గంటల సమయంలో రజిత తీవ్ర కడుపు నొప్పితో బాధపడింది. చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేసిన చెన్నయ్య ఆమెను సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికి ఇంట్లో ఉన్న పిల్లలను పరిగణనలోకి తీసుకున్న గమనించినప్పటికి ముగ్గురు పిల్లలు అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు.

దర్యాప్తులో పోలీసులు సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పిల్లలు ఎలా మరణించారని అనుమానాస్పద పరిస్థితులు నెలకొన్నాయి. ఇంట్లో ఆహారం విషప్రయోగానికి గురైందా? లేక ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

### విషాదంలో కుటుంబం

ఒకేసారి ముగ్గురు పిల్లల మృతితో చెన్నయ్య-రజిత దంపతులు శోకసంద్రంలో మునిగిపోయారు. అనుమానాస్పద మృతిపై పూర్తి నిజాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# ఎస్టీ మినీ గురుకుల పాఠశాలలో

## విద్యార్థులకు కాస్మోటిక్స్ వస్తువులు అందజేత







నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామ పరిధిలోని ఎస్టి మినీ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం తరపున వచ్చిన కాస్మోటిక్స్ విద్యార్థులకు అవసరమయ్యే వస్తువులను శుక్రవారం విద్యార్థులకు అందజేసిన ప్రిన్సిపల్ ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల తరపున ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్ అని పోతే సచ్చుడే..?

### - అధికారుల నిర్లక్ష్యమే నిదర్శనం
### - సిబ్బంది చేతి తడిపితేనే సర్టిఫికెట్ అటా..?





దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వారాలు గడిచిన ఆదాయం కులం ధ్రువీకరణ పత్రాలు అందించడంలో సిబ్బంది చేతులు తడిపినే తొందరగా అవుతుంది అని బాధితులు వాపోతున్నారు. ఇటీవల నూతన తాసిల్దార్ వచ్చినా కానీ సిబ్బంది తీరు మారడం లేదంటున్నారు. ఒక ధ్రువీకరణ పత్రం కావాలంటే వారం నుండి 15 రోజులు పాటు కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారు. సిబ్బంది చేతులు తడిపితే వారం కాదు.. గంట సేపట్లో అయిపోతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దుబ్బాక తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతికీ అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయం చుట్టూ తిరుగుతూ బాధితులు గోసపడుతున్నారు. ఈ కార్యలయం దుబ్బాక కు కిలో మీటర్ దూరంలో ఉన్నందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయం దుబ్బాక పట్టణ కేంద్రములో ఉంటే ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ తిప్పలు తప్పునని ఆవేదన వెలిబుచ్చారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన జాతీయ కార్యశాల

## - ఎంతో నేర్చుకున్నామన్న దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు

పటాన్ చెరు మేజర్ న్యూస్: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 26 నుంచి 28 వరకు 'పదార్థాల నిర్మాణ విశ్లేషణ కోసం ఎక్స్-రే విక్షేపం' (ఎక్స్-రే డిఫ్రాక్షన్ ఫర్ స్ట్రక్చరల్ అనాలిసిస్ ఆఫ్ మెటీరియల్స్) అనే అంశంపై మూడు రోజుల జాతీయ వర్క్ షాపును విజయవంతంగా నిర్వహించింది. దీని ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించి, దేశం నలుమూలల నుంచి తరలివచ్చి, ఇందులో పాల్గొన్న ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యశాల ఎక్స్-



రే డిఫ్రాక్షన్ (ఎక్స్ఆర్డీ) పద్ధతుల యొక్క లోతైన అన్వేషణను అందించింది. నిపుణుల ఉపన్యాసాలతో పాటు ఆచరణాత్మక శిక్షణ జతకలిసి, ఇందులో పాల్గొన్న వారికి నిర్మాణాత్మక విశ్లేషణలో అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేసింది. ఐఐటీ హైదరాబాదులోని మెటీరియల్స్ సైన్స్, మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రఖ్యాత విద్యావేత్త ప్రొఫసర్ రంజిత్ రామదురై ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త, శిక్షకుడిగా వ్యవహరించారు. ఎక్స్-రే డిఫ్రాక్షన్, డిఫ్రాక్టోమీటర్ జ్యామితి, అధునాతన పీక్ విశ్లేషణ పద్ధతుల యొక్క ప్రాథమిక సూత్రాలను ఆయా ప్రతినిధులు తెలుసుకున్నారు. దీనికి అదనంగా, ఎక్స్ఆర్డీ డేటాను వివరించడానికి అవసరమైన స్ట్రక్చరల్ రిఫైన్మెంట్ టూల్స్, సాఫ్ట్ వేర్ లపై ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. ఈ మూడు రోజుల నిర్విరామ కార్యక్రమంలో ప్రతినిధులందరినీ ఉత్సాహంగా ఉంచడమే గాక, ఎంతో విలువైన సమాచారాన్ని, బోధనానుభవాన్ని అలుపెరగకుండా





పంచిన ప్రొఫెసర్ రంజిత్ రామదురైని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా దుశ్వాలువ, జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు. నిర్మాణాత్మక, ప్రభావవంతమైన అభ్యాస అనుభవాన్ని అందించిన ఈ కార్యశాలను భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కె.విజయానందిని, డాక్టర్ సయాన్ చౌదని సమన్వయం చేయశారు. ఈ మూడు రోజుల కార్యశాలలో దేశవ్యాప్తంగా పలువురు పరిశోధకులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఎక్స్-రే డిఫ్రాక్షన్ (ఎక్స్ఆర్డీ) పద్ధతులలో శిక్షణ పట్ల వారు తమ సంతృప్తిని వ్యక్తం శారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో విద్యా, పరిశోధన పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు.

# అస్తి పన్నులు మార్చి 31లోపు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలి

### : దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్ను ఎరియర్స్ బకాయి యందు వడ్డీపై 90% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలందరూ ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొని ఆస్తిపన్నులు మార్చి 31 లోపు చెల్లించి దుబ్బాక నగర అభివృద్ధికి తోడ్పడగలరని కోరారు.

# అగ్నికి ఆహుతి కావాల్సిందేనా?

### చేర్యాలలో అందుబాటులో లేని ఫైర్ స్టేషన్



చేర్యాల మెజర్ న్యూస్ : చేర్యాల పాత నియోజక వర్గం పరిధిలో ఫైర్ స్టేషన్ అందుబాటులో లేక అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ,ఆస్తి నష్టం జరుగుతుంది చేర్యాల మండలం మున్సిపల్ పరిధిలో అధిక సంఖ్యలో రైస్ పత్తి మిల్లులు షాపింగ్ మాల్స్ తోపాటు బార్ అండ్ రెస్టారెంట్లలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు  అగ్నికి ఆహుతి కాక తప్పని పరిస్థితిలో వీటిలో అనుకోకుండా జరగాలని ప్రమాదం జరిగితే ఫైరింజన్ సుమారు 30 కిలోమీటర్ల నుంచి రావాల్సిన ఉండడంతో అనేక సందర్భాల్లో ఫైర్ ఇంజన్ వచ్చేసరికి పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం జరిగిన సంఘటనలో లేకపోలేదు ఇది ఇలా ఉంటే రైతుల వ్యవసాయ బాగుల వద్ద అగ్నిప్రమాదాలు జరిగి పశు గ్రాసం కాలిన సందర్భాలు కూడా ఉన్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు సంబంధించి స్పందించి చర్యల మున్సిపల్ కేంద్రానికి ఫైర్ ఇంజన్ కేటాయిస్తే చేర్యాల మద్దూర్, కొమురవెల్లి దూల్మిట్ట మండలాలలో ప్రజలకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ




వట్టిపల్లి .సూర్య మేజర్ న్యూస్. వట్పల్లి మండలంలో శుక్రవారం నాడు ,వివిధ గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు, రూపాయలు ,660 7656, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, చెక్కులను ,ఎమ్మార్వో శ్రీనివాస్ ,డిప్టిఎమ్ఆర్వో షబ్బిరెడ్డి, సమక్షంలో ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రతాప్ రమేష్ జోషి, పంపిణీ చేసినారు .జోషి మాట్లాడుతూ ,మండలంలో పార్టీ భేదం లేకుండా ,ప్రజలకు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలన్నీ అందిస్తామన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అండదండలు ఉంటాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో, డిప్యూటీ ఎమ్మార్వో ,మండల నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు

### దొంతి గ్రామంలో మెగా వైద్య క్యాంపు విజయవంతం
### హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా



రామాయంపేట మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో తమ సంస్థ దాతల సహాయ, సహకారాలతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా వెల్లడించారు. శుక్రవారం నాడు శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో తుప్రాన్ వి ఎస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.. సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ముందుండి నడిపించాలని కోరారు. తూప్రాన్ లోని వి ఎస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో దొంతి గ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సోసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య క్యాంపులు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాగా దొంతి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. శివంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతోపాటు, మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు, డెంటల్ డాక్టర్లు శిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డి జి శ్రీనివాస్ శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, మద్దెల సత్యం, దామోదర్ రావు, తోట శ్రీనివాస్, మద్దెల రమేష్, సతీష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు, గ్రామ కార్యదర్శి రమేష్, తో పాటు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గమ్మ తల్లికి బోనాలు

## ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలోని దుర్గమ్మ తల్లి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో ఆయా కాలనీలలోని మహిళలు శుక్రవారం అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించారు.. అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసిన అనంతరం మహిళలు బోనాలను అమ్మవారికి సమర్పించారు.. ఉదయం దు-ర్గమ్మ తల్లి ఆలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.. సాయంత్రం ఆయా కాలనీల నుండి మహిళలు భాజా భజంత్రీలతో శివ సత్తుల నృత్యాలతో బోనాలు నెత్తిన పెట్టుకొని శ్రీ సరస్వతి శిశు మందిర్ ( దేవిడి) వద్దకు చేరుకోగా అక్కడి నుండి భాజా భజంత్రీలతో ఊరేగింపుగా దుర్గమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని మహిళలు తమ మొక్కలను బోనాలను అమ్మవారికి సమర్పించారు.. ఉదయం నుండి ఆలయంలో అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. గ్రామ పెద్దలు. వేణుగోపాల్ గౌడ్ . రాజన్ గౌడ్ . మురళి పంతులు.. గుజరి కనకరాజు.



ఆర్ఎన్ సంతోష్ కుమార్. కందుకూరి రవీందర్.. దాదిగారి గంగాధర్.. నర్సింలు చారి సంతోష్ కుమార్.. సీతారామారావు.. సతీష్ గౌడ్ సర్వేశ్వర్ రవివర్మ బీరప్ప.. యువకులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద గుర్తుతెలియని మృతదేహం

## శవాన్ని గుర్తిస్తే సమాచారం ఇవ్వండి -పోలీసుల విజ్ఞప్తి

సంగారెడ్డి క్రైమ్ మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లాలో మరో అనుమానాస్పద మృతి కలకలం రేపుతోంది. సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు గ్రామీణ ఎస్ఐ రవీందర్ శుక్రవారం వెల్లడించారు. ఎలా బయటపడిందంటే స్థానికులు శుక్రవారం ఉదయం చౌరస్తా వద్ద ఒక వ్యక్తి కిందపడిఉండటాన్ని గమనించారు. ముందుగా అపస్మారక స్థితిలో ఉన్నాడేమోనని భావించారు. అయితే దగ్గరగా వెళ్లి చూసినప్పుడు అతడు మృతి చెంది ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసుల స్పందన సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 40-45 సంవత్సరాలుగా ఉ ంటుందని పేర్కొన్నారు. అయితే అతని వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లేకపోవడంతో అసలు వివరాలు తెలియరాలేదు. శవాన్ని మార్చురీలో భద్రపరిచిన పోలీసులు మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. మృతుడిని ఎవరైనా



గుర్తిస్తే 87126 56746 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు

# సంగారెడ్డిలో మరో విషాదం - వ్యవసాయ బావిలో పడి ఇద్దరు వలస కార్మికుల మృతి



సంగారెడ్డి క్రైమ్ మేజర్ న్యూస్.....సంగారెడ్డి జిల్లాలో మరో విషాదం చోటుచేసుకుంది. కోహిర్ మండలం పైడిగుమ్మల్లోని ఓ వ్యవసాయ బావిలో పడి ఇద్దరు వలస కార్మికులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

**ఏం జరిగింది?** యూపీకి చెందిన బైద్యనాథ్, ఒడిశాకు చెందిన హరిసింగ్ అనే వలస కార్మికులు పైడిగుమ్మల్లోని ఓ వెంచర్లో పని చేసేందుకు ఈ మధ్యనే వచ్చినట్లు పోలీసులు తెలిపారు. మార్చి 10న వీరిద్దరూ అదృశ్యమయ్యారు. వారు కనిపించకపోవడంతో మిత్రులు, సహచరులు అనుమానం వ్యక్తం చేశారు. అన్వేషణ తర్వాత వారి ఆచూకీ లేకపోవడంతో మార్చి 13న కోహిర్ పోలీస్ స్టేషన్లో అదృశ్యంపై కేసు నమోదైంది.

**దర్యాప్తులో మలుపు** కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. గురువారం రాత్రి స్థానికుల సమాచారంతో పోలీసులు పైడిగుమ్మల్లోని ఓ వ్యవసాయ బావిని తనిఖీ చేశారు. అందులో ఇద్దరు మృతదేహాలు గుర్తించి వెలికితీశారు. మృతులు అదృశ్యమైన బైద్యనాథ్, హరిసింగ్లుగా గుర్తించారు.

**అనుమానాస్పద మృతి - విచారణ కొనసాగుతోంది**

వలస కార్మికులు వ్యవసాయ బావిలో ఎలా పడ్డారు? ప్రమాదవశాత్తూ జారి పడిపోయారా? లేక ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. మృతదేహాలను పోస్టార్టం నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. పూర్తి నివేదిక రాగానే మరింత సమాచారం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని పిట్టలకేరిలో శుక్రవారం నాడు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, సదాశివపేట పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సిద్ధన్న, మాజీ కౌన్సిలర్ లు ప్రసన్న శంకర్ గౌడ్, నాగరాజుగౌడ్, గుండు రవి , బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వీరన్న స్వామి, రఘు, మైనార్టీ



నాయకులు మాజీ కౌన్సిలర్ వాజిద్, చోటు బాయ్, బిట్ల ప్రేమ్, సజ్జి, వసీం, వాజిద్, సాబీర్, షకీల్, నౌషీద్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ లో ఘనంగా నల్లపోచమ్మతల్లి బోనాల మహోత్సవం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ఇందూర్ గ్రామంలో శ్రీనల్లపోచమ్మతల్లి బోనాల మహోత్సవాన్ని శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది,ముందుగా అమ్మవారికి అభిషేకం,ప్రతేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులు నైవేద్యాలు పెట్టి,ఒడి బియ్యం పోశారు,అనంతరం డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు.

# మారని మందుబాబుల తీరు



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్ తండ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో కొన్ని రోజులుగా మందుబాబులు రాత్రి వేళల్లో హల్చల్ చేస్తున్నారు. రెడ్యా నాయక్ తండ గ్రామానికి సమీపంలో వైన్స్ ఉండడంతో పాటు వైన్స్ యజమానులు విచ్చలవిడిగా గ్రామాలలో బెల్ట్ షాపులకు అనుమతించడంతో మందుబాబులు పాఠశాల ఆవరణంతో పాటు వరండాల్ లో మద్యం సేవించి సీసాలు వదిలి వెళ్తున్నారు. దీంతోపాటు గత కొన్ని రోజులుగా మండలంలోని పలు గ్రామాలలోని పాఠశాలలో ఇదే సమస్య పునరావృతం అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు హెచ్చరించిన మందుబాబులు తీరు మారడం లేదు. పాఠశాలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతుండడంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు.

# మేడికుంద గ్రామం. ఎస్సీ కాలనీలో, సీసీ రోడ్డు పనులు ప్రారంభం




వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్, వట్టిపల్లి మండలంలోని ,మేడికుంద గ్రామం ,ఎస్సీ కాలనీలో గురువారం నాడు సిసి రోడ్డు పనులు ప్రారంభించినారు .గత పది సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం లేక కాలనీవాసులు చాలా ఇబ్బంది పడినామనారు.నూతనంగా సీసీ రోడ్డు ఏర్పాటు చేసినందుకు ఆనందం వ్యక్తం చేసినారు .ఆరోగ్యశాఖ మంత్రి ,దామోదర్ రాజనర్సింహకు, ధన్యవాదాలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పత్రి విటల్ ,మాజీ ఎంపీటీసీ శంకరప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టరు హబీబు,గ్రామ అధ్యక్షులుకచూర్ రావు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

# ఎవ్వరైతే మాకేమీ.. ఇసుకాసురులు

✦ రాత్రివేళలో ఇసుక రవాణా మైసమ్మ వాగులో మాయమైన ఇసుక చూచి చూడనట్లు రెవెన్యూ అధికారులు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....అరెల్లి మైసమ్మ వాగులో గుట్టు చప్పుడు కాకుండా రాత్రివేళలో ఇసుక మాయమైపోతుంది. నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన నిజాంపేట గ్రామంలో ఇసుకాసురులు జోరుగా అక్రమంగా ఇసుక మాఫియా కొనసాగిస్తున్నారు. నిజాంపేట గ్రామానికి ఒక కిలోమీటర్ దూరంలో భూమి సర్వే నెంబర్ 1132, 1133,1054/ఈ,1055/ఈ,లో వ్యవసాయ పట్ట భూమి ఉంది. ఈ పట్ట భూమిలో నుండి అరెల్లి మైసమ్మ వాగు ఉంది. ఈ వాగులో నుండి అధికారుల అండదండలతో, అధికార పార్టీకి చెందిన బడ బాబులు, ఇసుకను అక్రమార్కులు రవాణా చేస్తున్నారు. భూ యజమానులు అధికారులకు వినతిపత్రం అందజేసిన ఫలితం లేకుండా పోయింది. అధికారులు మాత్రం ఆరు కాయలు, మూడు పూవ్వులు లాగ కొనసాగుతుంది. ఈ విషయంపై పలు మార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకునే పాపనపోలేదు. పట్టదారునికి తేయలియకుండా ఇసుకాసురులు అధికారులతో చేతులు కలుపుతున్న ట్లు సమాచారం. భూమి సర్వే నెంబర్ 1132,1133,1054/ఈ,1055/ఈ, యజమాని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను కలుస్తున్నట్లు సూర్య మేజర్ న్యూస్ కు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఏలా స్పందిస్తారో అప్పటి వరకు వేచి చూడాల్సిందే..?

## ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలి

## : ఇఫ్తార్ పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి




పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పెద్దశంకరంపేటలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టీపిసిసి సభ్యులు కర్నె శ్రీనివాస్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధు. నాయకులు నారాగౌడ్,మాజీ ఎంపీపీ బాసాడ రాజు, సత్యనారాయణ, రాజేందర్ గౌడ్, దాచ సంగమేశ్వర్, గంగారెడ్డి, పండరి, జహంగీర్, సలీం, భానుగౌడ్, యాదుల్ తదితరులున్నారు.

## నిధులు లేక.. గ్రామాల నిర్వీర్యం




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి .... సంవత్సరం దాటిన గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలన్నీ నిర్వీర్యం అవుతున్నాయి. గ్రామాలలో నిధులు లేక పనులు చేయలేక అభివృద్ధి కుంటుపడుతూ గ్రామాలు బోసిపోతున్నాయి. గ్రామాలు దేశానికి పట్టు-కొమ్మలని చెప్పుకుంటూ గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం శోచనీయం. వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని జిల్లా అధికారులు చెప్తున్నారు. కానీ నిధులు ఇవ్వాలనే ఆలోచన లేకపోవడం విచారకరమని, గ్రామాలకు సర్పంచులు, వార్డు మెంబర్లు లేక అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు అంటున్నారు.

. అందులో జిల్లాలో 492, గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరపకపోవడంతో 15వ ఆర్థికకేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు నిలిపివేశారు. మార్చి నెల ఆర్థికసంవత్సరం ముగుస్తుంది. దీనితో రావలసిన నిధులు %ూ% కావడం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. గ్రామపంచాయతీలకు ఇంటి పన్నులే దిక్కుగా మారాయి. పన్నుల వసూళ్లకు వెళితే కనీసం మౌలిక వసతులు కల్పించరు కానీ పన్నులు ఎందుకు కట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందిని కార్యదర్శులను నిలదీస్తున్నారు. గ్రామాలలో మౌలిక తాత్కాలిక సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ కార్యదర్శులు అప్పులు తీసుకువచ్చి కట్టలేక చావే శరణ్యం అంటున్నారు. గ్రామపంచాయతీ పాలనను నెట్టుకొస్తున్నారు. గ్రామపంచాయతీలకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో ? మా బాధలు ఎప్పుడూ తీరుతాయో! అని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

- అప్పులతో నెట్టుకొస్తున్న పంచాయతీ కార్యదర్శులు
-ఎమెదక్ జిల్లాలో గ్రామ పంచాయితీలు 492
-ఎజడ్పీటీసీలు 21, ఎంపీటీసీలు 190
- ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఎన్నికలు..?
తరువాత గ్రామ పంచాయతీలకు ఎన్నికలు...?

త్వరలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు.

మెదక్ జిల్లాలో 2025లో జరిగే జడ్పిటిసి 21, ఎంపీటీ సీ మొత్తం 190 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే నెలలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం కసరత్తు ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది.

రిజర్వేషన్లు పూర్తి

బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావించడం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో రెండింటికీ అసెంబ్లీలో ఆమోదింపజేసి చట్టబద్ధత కల్పించారు. రాష్ట్ర గవర్నర్ సంతకం చేసి గెజిట్ విడుదల చేయవలసి ఉంది. వచ్చే నెలలో మొదట జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగే విధంగా ఆ పిదప మున్సిపల్ ఎన్నికలు, ఆ తర్వాత పిఎసిఎస్ ఎన్నికలు జరిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. రాష్ట్రంలో ఎన్నికలు ప్రారంభమైతే దాదాపు సంవత్సరం కాలం ఎన్నికల కోడ్ ఉండే అవకాశాలు ఉన్నాయి.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ నిర్వహించిన వ్యవసాయ అధికారులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో గల ఫర్టిలైజర్ సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ రాయికోడ్ మండల పరిధిలోని ఫర్టీలైజర్ దుకాణాలను శుక్రవారం నాడు తనిఖీ చేయడం జరిగింది రాయికోడ్ శ్రీ సాయి ఫర్టీలైజర్స్- చిమ్నాపూర్ మన గ్రోమోర్ సెంటర్ - రాయికోడ్ శ్రీ వేంకటేశ్వర ఫర్టీలైజర్స్ - రాయికోడ్ పి ఏ సి ఎస్ ఇందూర్ దుకాణాల ను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో బాగంగా ఫర్టిలైజర్ దుకాణాల. డీలర్లకు క్రింది సూచనలు చేయడం జరిగింది ఎరువుల,విత్తన మరియు పురుగుమందుల లైసెన్సు లను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని రోజు వారీ ఎరువుల వివరాలను స్టాక్ రిజిష్టర్ లలో తప్పనిసరిగా పొందుపరచాలి అలాగే ప్రతి ఎరువుల షాప్ లలో స్టాక్ బోర్డులు పెట్టీ,రోజువారీ ఎరువుల వివరాలు పొందుపరచాలి అని తెలియజేశారు

ఈయొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ రాయికోడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ రాయికోడ్ మండల వ్యవసాయ అధికారి సారిక తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం మైనారిటీలపై జరిపిన అన్యాయాన్ని ఇక జరగనివ్వం

**: సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకుట నర్సారెడ్డి**

**- అట్టడుగున నిలిచిన మైనార్టీల**

**- సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**- మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది**

**- ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో ప్రాధాన్యత కల్పిస్తున్నాం**






గజ్వేల్ మేజర్ న్యూస్ : సమాజంలో అట్టడుగుల నిలిచిన మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీల అభ్యున్నతి అంటే భవన నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు కాదని, ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి తీర్చిదిద్దడంతోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కుల గణన చేపట్టి మైనార్టీల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇవ్వగా, రిజర్వేషన్లు, ఉద్యోగాలు, విద్య, సంక్షేమ పథకాల అమలులో అవకాశం కల్పించే%శీ%దుకు కుల గణన ఎంతో తోడ్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాన్ని తమ హయాంలో జరగనివ్వమని, మైనార్టీ డిక్లరేషన్ లో భాగంగా మైనార్టీ సబ్ ప్లాన్ అమలు చేసే అవకాశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. దేశంలో అన్ని మతాలు, కులాలతోపాటు మైనార్టీల రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని అన్నారు. మైనార్టీల ఆర్థిక ఉద్ధరణ, సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ పథకాల అమలులో ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా గజ్వేల్ మైనార్టీలు ఏ సమస్య ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చని వివరించారు.